క్లుప్తంగా

పాలకేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాల పరిశీలన

చీరాల: పట్టణంలోని పలు పాల కేంద్రాల్లో జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం సమీపంలోని పలు పాల కేంద్రాలను తనిఖీ చేశారు. పాలు భద్రపరిచే ఫ్రీజర్లు, పాలు, పెరుగు పదార్థాలను పరిశీలించి నమూనాలు సేకరించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చినగంజాం: మండలంలోని చినగంజాం, కొత్తపాలెం, పెదగంజాం విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మతుల నిర్వహణ పురస్కరించుకొని విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పడవల గణనారాయణ తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

40 శాతం రాయితీపై శనగలు సిద్ధం

మార్టూరు: శనగ పంట సాగు చేయు రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న శనగ విత్తనాలు 40 శాతం రాయితీపై పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని రైతులు స్థానిక ఆర్బీకే సెంటర్‌లలో సంప్రదించాలని మార్టూరు సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ కేవీ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెంట్యాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పంటల నమోదు చేసుకుంటున్న రైతులు సంబంధిత ఆర్బీకే సెంటర్‌లలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని ఆయన సూచించారు. శనగ విత్తనాలు జేజీ-11 రకం, కాక్ 2 రకం అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఏఓ కిరణ్‌కుమార్, ఉద్యాన వన శాఖాధికారి బి. హనుమంతనాయక్, ఆర్బీకే సిబ్బంది, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇచ్చిన టీసీలు రద్దు

చీరాల అర్బన్: ఈపూరుపాలెం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఇటీవల ఇద్దరు విద్యార్థులకు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు ఇచ్చిన విషయంపై డీఈఓ పి.రామారావు స్పందించారు. ఈ వ్యవహారం వార్తాపత్రికల్లో రావడంతో నిజనిజాలు తెలుసుకునేందుకు త్రీమెన్ కమిటీని నియమించారు. విద్యార్థి పదోతరగతి చదువుతుండటంతో చదువుకు ఇబ్బంది కలుగకుండా తిరిగి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని సూచించారు. అలానే మరో విద్యార్థికి ఇచ్చిన టిసిని రద్దు చేశారు. దీంతో ఇద్దరికి పాఠశాలలో అడ్మిషన్ లభించింది. అయితే ఆయా తొలగింపు విషయంపై డీఈఓ తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

మరుగుదొడ్డి కోసం దరఖాస్తు చేసుకోవాలి

వేటపాలెం: గ్రామాల్లో మరుగుదొడ్లు లేనివారు మరుదొడ్ల నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవాలని గ్రామ ప్రత్యేక అధికారి ఐ. కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని అక్కాయిపాలెం, పాపాయిపాలెం గ్రామాల్లో గ్రామ సభలు శుక్రవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా స్వచ్ఛతా హి సేవలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పూరిమ, వినయ్‌కుమార్, స్వాతి వలంటీర్లు పాల్గొన్నారు.

సులభతర బోధన అందించాలి

దగ్గుబాడు (కారంచేడు): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన సులభతరమైన విద్యా బోధనలు చేయాలని యర్రంవారిపాలెం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ పి. శేఖర్ అన్నారు. శుక్రవారం దగ్గుబాడు మొయిన్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ ప్రాథమిక పాఠశాల, అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఉదయం అసెంబ్లీ సమయం నుంచి వారికి బోధిస్తున్న తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలా అర్థం అవుతుందో కూడా ఆయన విద్యార్థులను ప్రశ్నించి తెలుసుకున్నారు. హెచ్ఎంలు భవనం శ్రీనివాసరెడ్డి, బెనజీర్ బుట్టో, సుభాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

చీరాల రూరల్ : న్యాయవాదుల కోసం తక్షణమే న్యాయవాద రక్షణ చట్టాన్ని అమలుచేసి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని న్యాయవాదులు ముక్తకంఠంతో కోరారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాలులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పెంచిన వెల్ఫేర్ స్టాంప్ తగ్గింపుపై మాట్లాడారు. కోర్టు ప్రాంగణంలో నిలిచిపోయిన నూతన బార్ అసోసియేషన్ బిల్డింగ్‌ను పునరుద్ధరించాలని సూచించారు. బార్ కౌన్సిల్‌కు పంపనున్నట్లు అధ్యక్షుడు రమేష్ బాబు పేర్కొన్నారు.

డయల్ యువర్ డీఎంకు మూడు వినతులు

చీరాల అర్బన్: ప్రయాణికుల సమస్యలు, సలహాలు, సూచనలు అందించేందుకు శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి మూడు వినతులు అందినట్లు డిపో మేనేజర్ జంజనం శ్యామల తెలిపారు. పర్చూరు నుంచి చెరుకూరుకు వయా పోతుకట్ల మీదగా అదనపు సర్వీసు, చీరాల నుంచి తిమిడిదపాడుకు వయా స్వర్ణ మీదగా సర్వీసును నడపాలని కోరారన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు



బొమ్మనం పాడు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కృష్ణచైతన్య



చీరాల: హరిప్రసాద్‌నగర్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు



చినగంజాంలో ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు

అద్దంకి రూరల్: రాబోయే ఎన్నికల్లో జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం బొమ్మనంపాడులో వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నదేనన్నారు. బాపట్ల జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్రంలో ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్లస్టర్-1 హరిప్రసాద్‌నగర్ సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల మేలు చేసే పలు సంక్షేమ పథకాలను అందించిందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనేది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండ్రు బాబ్జి, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జ్ కోలా శివ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల అనిల్, గోలి స్వాతి, కె.యానాదిరావు, కో-ఆప్షన్ మెంబర్ షేక్ కబీర్, పార్టీ నాయకులు ఎస్.అనిల్, కోడూరి ప్రసాద్‌రెడ్డి, యాతం మేరిబాబు, షేక్ సుభాని, షేక్ రియాజ్, వాసిమళ్ళ వాసు, చిలుకోటి శ్రీను, తలకాయల సుధీర్, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, రావినూతల నాగేశ్వరరావు, ఎం. సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ఈపూరుపాలెంలో..

ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెం-2 సచివాలయం పరిధిలో నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. ఎంపీడీఓ నేతాజీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ బోయిన కేశవులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్‌కుమార్, బిట్రా శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీనివాసరావు, ఎ.నారాయణ, గుంటూరు వెంకటసుబ్బారావు, గుర్రం బుజ్జి, బుర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

జె.పంగులూరు: రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో జగనన్నను గెలిపిస్తాయని మండల కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకటసుబ్బారావు అన్నారు. పంగులూరు సచివాలయం-2 లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం శుక్రవారం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు 100 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని చెప్పారు. అనంతరం ఎంపీడీఓ రామాంజనేయులు మాట్లాడుతూ పంగులూరు సచివాలయం-2 లో ప్రత్యక్షంగా 25 పథకాలకు గాను రూ. 14,62,12,524 నేరుగా లబ్ధిదారుకు అందాయన్నారు. పరోక్షంగా 8 పథకాలలో రూ. 3,31,05,538 లబ్ధి చేకూరిందన్నారు. సర్పంచ్ గుడిపూడా నాగేంద్రం రామారావు, ఎంపీటీసీ నూతలపాటి రాములు, కోఆప్షన్ సభ్యులు ఖాశీంఖాన్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బల్లికురవ: అందరికీ సంక్షేమ పథకాలు అభివృద్ధి జరగాలంటే జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి సీఎంగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుగు చింతల పేరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పుమాగులూరు 1 సచివాలయంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ పి. మహాలక్ష్మమ్మ, జేసీఎస్ అధ్యక్షుడు టి. నరేష్, ఎంపీడీవో రాంబాబు, ఈవోఆర్డీ సుమతి, సెక్రటరీ సీహెచ్ వరప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు సచివాలయం 2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, జేసీఎస్ కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి సచివాలయ పరిధిలో ప్రభుత్వం లబ్ధిదారులకు అందించిన నిధులకు సంబంధించి వివరించారు. జిల్లా కార్యదర్శి షేక్ బాబుల్లా, సచివాలయ కన్వీనర్ అమ్మిశెట్టి శ్రీనివాసరావు, షేక్ మాలిక్ పాల్గొన్నారు.

యద్దనపూడిలో...

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు అందించిన నగదు వివరాలతో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం పూనూరు సచివాలయం 1 పరిధిలో ప్రారంభించారు. పూనూరు సర్పంచ్ సుధాకర్ ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి మోహనరావు, నోడల్ అధికారి, విస్తరణాధికారి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు, గృహసారథులు పాల్గొన్నారు.

చినగంజాంలో..

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండలంలోని చినగంజాం సచివాలయం 2 పరిధిలో శుక్రవారం నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, కడవకుదురు ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు, కేవీ సుబ్బారావు చౌదరి, సుబ్బారెడ్డి, పల్లపోలు లక్ష్మీనారాయణ, పాదర్తి ప్రకాష్, ఏ. శ్రీరామకృష్ణ, నటరాజ్, బ్రహ్మయ్య, సూర్యనారాయణరెడ్డి, పోతురాజు రెడ్డి, టి. తిరుపతిరావు పాల్గొన్నారు.

మార్టూరులో..

మార్టూరు గ్రామ సచివాలయం 2 పరిధిలో శుక్రవారం సాయంత్రం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి నేతాజీ కాలనీలో శుక్రవారం రాత్రి బీసీ కాలనీలో పల్లె నిద్ర చేశారు. సర్పంచ్ భూక్యా సునీతా భాయి, ఎంపీపీ భూక్యా శాంతి భాయి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, ఫఠాన్ కాలేషావలి, ఎంపీటీసీ కరిముల్లా, సుగుణరావు, జి. రవిచందర్, రాజానాయక్, బాబు నాయక్, గద్దం మస్తాన్‌వలి, సులేమాన్, ఫలావు బాజీ, కాకోలు నాగేశ్వరరావు, కొండ మస్తాన్, కరిముల్లా పాల్గొన్నారు.

బల్లికురవ: కొరిశపాడు సచివాలయం ప్రాంగణంలో శుక్రవారం ఎంపీపీ సాధినేని ప్రసన్న కుమారి సంక్షేమ అభివృద్ధి పనుల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ విజయ్ కుమార్, ఈవో దుర్గ పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): స్థానిక సచివాలయం 2 పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయంలో ప్రభుత్వసంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు పొందిన లబ్ధి గురించి మంజూరు చేసిన నిధులు గురించి ప్రజలకు వివరించారు. మండల కన్వీనర్ కఠారి అప్పారావు, ముప్పాళ్ల రాఘవయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కారంచేడులో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణ మోహన్

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నరేళ్ళలో గతంలో ఉన్నడూ జరగని అభివృద్ధి, సంక్షేమాన్ని చేసి చూపించిన ఘనత జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం కారంచేడు కాలువ సెంటర్‌లోని దగ్గుబాటి రామకృష్ణ ఇంటి వద్ద స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలన్నారు. ప్రతి గడపకు జగనన్న పాలన వలన జరిగిన ఉపయోగాలను తెలియజేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఇంటికీ జగనన్న అందించిన లబ్ధిని గుర్తు చేసి రాబోవు రోజుల్లో ఇంకా జరిగించాల్సిన అభివృద్ధిని కూడా తెలియజేద్దామని పిలుపునిచ్చారు. జగనన్న పాలనలో చేసిన వాగ్దానాలు, ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేసి దేశంలోనే తిరుగులేని ముఖ్యమంత్రిగా ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. దగ్గుబాటి రామకృష్ణ, పోతిన సుబ్బారావు, యార్లగడ్డ పాపారావు, జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, సుధాకర్, సుబ్బయ్య, గర్నెపూడి ప్రసాద్, యార్లగడ్డ కోటేశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్రెపాటి అనీల్‌బాబు, స్వర్ణ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత



క్రీడాదుస్తులు అందిస్తున్న ట్రస్టు నిర్వాహకులు

చీరాల అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు చేయూత అందించడానికి ఊరా మస్తాన్‌రావు ట్రస్ట్ ముందుకు రావడం అభినందనీయమని పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో ట్రస్టు ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, సామగ్రి అందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సుందరరామిరెడ్డి, పవని భానుచంద్రమూర్తి, గాదంశెట్టి సుబ్రహ్మణ్యం, డీవీడి ప్రసాద్, శివరాజకుమారి, రంగా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న కృష్ణ చైతన్య

అద్దంకి: సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని శంఖవరప్పాడు (రెడ్డిపాలెం)లో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధి దారులను అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, అవిశెన ప్రభాకరరెడ్డి, సర్పంచ్, గ్రామనాయకులు పాల్గొన్నారు.

మేదరమెట్ల ఆస్పత్రి వైద్యాధికారిగా నిఖిల రెడ్డి



డాక్టర్ నిఖిల రెడ్డి

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల యర్రం చినపోలిరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి నూతన వైద్యాధికారి గా పి.నిఖిల రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో వైద్యశాలలో పనిచేసిన డాక్టర్ ఎస్‌వీ సుబ్బారావు ఉన్నత చదువుల నిమిత్తం పదవి నుంచి తప్పుకున్నారు.

ఆరుతడి పంటలు సాగు చేసుకోండి



మాట్లాడుతున్న ఎంఏఏబీ చైర్మన్ శ్రీనివాసరావు

వేటపాలెం: రబీలో రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు సూచించారు. రామన్నపేట-2 రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. వర్షాలు రైతులకు ఎంతో మేలు చేశాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతుకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంట కాలవల్లో పేరుకుపోయిన తూటు కాడ వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఏఓ ఐ. కాశీవిశ్వనాథ్, సభ్యులు జేవీ రామారావు, సీహెచ్ వాసు, పులి సోమయ్య, ఎస్ ప్రభాకరెడ్డి, ఏపీడీఓ ఎస్ శ్రీలక్ష్మి, పశువైద్యాధికారి భాగ్యశ్రీ పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షకు 300 మంది హాజరు



చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ తదితరులు



ఇంకొల్లులో పరీక్ష నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని 6 హైస్కూళ్ళలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ సంయుక్తంగా ప్రతి ఏడాది నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే పరీక్షకు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి పాఠశాల నుంచి 8,9,10 తరగతుల నుండి ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు నవంబరు 30వ తేదీ నిర్వహించే మండల స్థాయి పరీక్షకు హాజరవుతారని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చెంచయ్య తెలిపారు.

జనవిజ్ఞాన వేదిక సంబరాలు

చినగంజాం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పాఠశాల స్థాయి సైన్సు సంబరాలు శుక్రవారం చినగంజాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని ఎంఈఓ బి. అజయ్ కుమార్, పాఠశాల హెచ్ఎం డి. రత్నకుమారి ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, మండల అధ్యక్షుడు ఎస్. నరసింహారావు పాల్గొన్నారు.

ఘనంగా జలాభిషేకం



జలబిందెలతో మహిళల ఊరేగింపు

వేటపాలెం: స్థానిక పాకనాటి వీధిలో వేంచేసియున్న గంగమ్మ దేవస్థానంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ మహిళలు జలబిందెలతో శుక్రవారం అభిషేకాలు చేశారు. ముందుగా మహిళలు జలబిందెలతో మేళ తాళాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి 101 జలబిందెలతో అభిషేకం చేసి పూజలు చేశారు.

జ్ఞాన సంపాదనకు గ్రంథాలయాలు కీలకం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

చీరాల అర్బన్: జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు కీలకమని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్లు, పోస్టర్లను స్థానిక శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నేటి ఆధునిక సమాజంలో యువత సెల్‌ఫోన్లకు అలవాటుపడి పుస్తకాలకు దూరమవుతున్నారన్నారు. జ్ఞానాన్ని సాధించాలంటే పుస్తకాలను చదవాల్సిందేనన్నారు. గ్రంథపాలకురాలు డి.ధనమ్మ, నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పవని భానుచంద్రమూర్తి, హరిప్రసాద్, కనక లింగేశ్వరరావు, ఎంవీ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడి ఖండిస్తూ నిరసన



మార్టూరులో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మార్టూరు: పాలస్తీనాపై ఇజ్రాయేల్ చేస్తున్న యుద్ధాన్ని నివారించి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రపంచ దేశాల సాయంతో ఐక్య రాజ్య సమితి కృషి చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మార్టూరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు గన్నవరం రోడ్డు నుండి స్టేట్ బ్యాంక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నాయకులు ప్రసంగించారు. నాయకులు ఓపీడీఆర్ బాషా, బత్తుల హనుమంతరావు, వై. రాంబాబు, సూరిబాబు, బాషా, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చందలూరులో ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షలు



పరీక్ష ప్రశ్న పత్రం సీల్ తీస్తున్న వడ్డవల్లి వీరనారాయణ

జె.పంగులూరు: మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలను వడ్డవల్లి అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. చుట్టు పక్కల గ్రామాల నుంచి 25 పైగా పాఠశాలల నుంచి 345 మంది హాజరయ్యారు. అజిత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ భోజనం ఏర్పాట్లు పర్యవేక్షించారు. హెచ్ఎం గిరిజ మాట్లాడుతూ వీరనారయణ కుమారుని ఆశయాలను కొనసాగించటానికి ఇలాంటి పోటీ పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఘనంగా ధన్వంతరీ జయంతి వేడుకలు



దగ్గుబాడులో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కృష్ణకుమార్

దగ్గుబాడు (కారంచేడు): జాతీయ 8వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం దగ్గుబాడు ఆయుర్వేద వైద్యశాలలో ధన్వంతరీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని దగ్గుబాడులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పి. కృష్ణకుమార్ మాట్లాడుతూ మన చుట్టూ ఉండే అనేక ఔషధ గుణాలుండే మొక్కలను నిర్లక్ష్యం చేస్తుంటామన్నారు. దగ్గుబాడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, వైద్య సిబ్బంది, ఆయుర్వేద సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక



మార్టూరు ప్రజావేదికలో ఆడిట్ వివరాలు వెల్లడిస్తున్న సిబ్బంది

మార్టూరు:మండలంలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మండల స్థాయి సామాజిక తనిఖీ సమావేశం శుక్రవారం మార్టూరులో నిర్వహించారు. బాపట్ల జిల్లా డ్వామా పీడీ అర్జునరావు పనులకు సంబంధించి ఆడిట్ వివరాలను వినిపించారు. ఏపీడీ రాజేష్, ఎంపీడీఓ జి. నితిన్, జిల్లా విజిలెన్స్ అధికారి శోభన్, ఏపీఓలు బుల్లియ్య, లక్ష్మీనారాయణ, విజిలెన్స్, ఇఉపాధి హామీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.